క్లుప్తంగా

యూటీఎఫ్ నగర శాఖ నూతన కమిటీ ఎన్నిక

ఒంగోలు సెంట్రల్: యూటీఎఫ్ భవన్‌లో ఆదివారం నగర శాఖ కార్యవర్గ సమావేశం టౌన్ జనరల్ సెక్రటరీ సీహెచ్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చావలి వెంకటరమణయ్య, అధ్యక్షురాలిగా సీహెచ్ జ్యోత్స్నాదేవి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలిగా ఎ.సుధారాణి, సహాధ్యక్షులుగా ఎస్.భాస్కర్, కోశాధికారిగా షేక్ రసూల్, కార్యదర్శులుగా ఎన్.స్టాలిన్, బి.సుబ్బారెడ్డి, ఏడుకొండలు, శ్రీనివాసులు, జీనత్ పర్వీన్, వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్లుగా చిట్టెం శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసులు, ఎం.బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమ నిర్వాహకులుగా యూటీఎఫ్ నాయకులు కేవీ ప్రసాద్ వ్యవహరించారు.

క్విస్ కాలేజీలో ఉచిత వైద్య శిబిరం



విద్యార్థులకు సూచనలిస్తున్న వైద్యులు

ఒంగోలు సెంట్రల్: క్విస్ కళాశాల ఆవరణలో రోటరాక్ట్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్, క్విస్ సెట్, రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్, లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు. క్విస్ కళాశాల చైర్మన్, వైస్ చైర్మన్లు డాక్టర్ సూర్యకళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ ఎన్ గాయత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.హనుమంతరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఒంగోలు ట్రంక్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



నివాళులర్పిస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు



జీజీహెచ్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న మెడికల్ విద్యార్థులు, డాక్టర్లు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఒంగోలు సెంట్రల్: రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పట్టణంలోని పలు సంఘాలు, పార్టీలు ఘనంగా నిర్వహించాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం ప్రాముఖ్యతను, అంబేడ్కర్ ఆశయాలను వక్తలు ఆయా సమావేశాల్లో వివరించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ట్రంక్ రోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సంఘ అధ్యక్షుడు షేక్ ఖాశిం వలి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు చప్పిడి వెంగయ్య, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు సంపత్‌కుమార్ ముఖ్యఅతిథులు పాల్గొని రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పత్రా బంగారం, దళిత నాయకులు శ్రీను, సుబ్బారావు, ముస్లిం మైనార్టీ నాయకుడు కరిముల్లా పాల్గొన్నారు.

■ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో.. అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ సిటి కోఆర్డినేటర్ గుత్తి కోటేశ్వర రావు, ఎయిమ్ జిల్లా అధ్యక్షుడు కరువది అనిల్ కుమార్, ఉద్యోగ సంఘాల నాయకుడు భాను పాల్గొని ప్రసంగించారు.

■ గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొప్పోలు రోడ్‌లో రాజీవ్ గృహకల్ప కాలనీలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గంగా సుబ్బారావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైల్వే రిటైర్డ్ మేనేజర్ పాలపర్తి యానాది, సంఘ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ రాము, ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ వలి, సుధాకర్, చక్రవర్తి, చంటి కృష్ణ ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

■ క్విజ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యకళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.దక్షిణామూర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ధనమూర్తి పాల్గొన్నారు.

■ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల కోసం పనిచేయాలని, విద్యార్థులు, యువత బాధ్యత కలిగి సమాజంలో ప్రముఖ పాత్ర వహించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ అన్నారు. జీజీహెచ్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎస్ఆర్ఎం డాక్టర్ బి.తిరుమలరావు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటి సూపరిండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ రిచర్డ్స్, ఉద్యోగుల ప్రతినిధి ప్రసాద్‌రాజు, సుబ్బారావు తదితరులు రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

సక్కుబాయమ్మ డిగ్రీ కళాశాలలో..

సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు పేర్కొన్నారు. దామచర్ల సక్కుబాయమ్మ డిగ్రీ కళాశాలలో సాంఘిక సంక్షేమ హాస్టల్ 2, 3లో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ.. ప్రత ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వరకట్న నిషేధం, మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్‌ను తనిఖీ చేశారు. వసతి గృహ అధికారులు స్వప్నలత, శిరీష పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

చీమకుర్తి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, ఎస్సై రామిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం చీమకుర్తిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, గోపురపు చంద్ర, సోమా యానాదిశెట్టి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ వర్ధంతి బ్రోచర్ ఆవిష్కరణ:

డిసెంబర్ 6న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు ఆదివారం చీమకుర్తిలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మాదిగ సంక్షేమ సంఘ పోరాట సమితి అధ్యక్షుడు సుజన్ మాదిగ ఆధ్వర్యంలో వచ్చేనెల 6న అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. మందా సుధాకర్, బాలాజీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కొప్పోలు రోడ్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గిరిజన ఐక్యవేదిక నాయకులు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, ఎస్సై



విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు



శివాలయంలో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి



హరిహరక్షేత్రంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, టీటీడీ సభ్యుడు శిద్దా సుధీర్

● శివాలయంలో బూచేపల్లి, హరిహర క్షేత్రంలో శిద్దా కుటుంబాల పూజలు

జ్వాలాతోరణం.. పాప హరణం..

ఒంగోలు మెట్రో: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం నగరంలోని శైవ క్షేత్రాల్లో జ్వాలాతోరణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక కేశవస్వామిపేటలోని కాశీ విశ్వేశ్వర దేవస్థానంలో, కొత్తపట్నం బస్టాండ్ వద్ద తూర్పుపాలెం శివాలయంలో, లాయర్‌పేట షిరిడీ సాయిబాబా మందిరంలో, అంజయ్య రోడ్డులోని కాశీ విశ్వేశ్వర ఆలయంలో, సంతపేట షిరిడీ సాయిబాబా మందిరంలో ఆలయ అర్చకులు జ్వాలాతోరణాన్ని వెలిగించి స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఆదివారం ప్రదోషకాలంలో మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి శివుడిని దర్శించుకున్నారు.

కన్నుల పండుగలా జ్వాలా తోరణం

చీమకుర్తి: కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి చీమకుర్తిలోని సాక్షి రామలింగేశ్వరస్వామి ఆలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి జ్వాలా తోరణ వేడుకలను కన్నుల పండుగలా నిర్వహించారు. భక్తులతో కలిసి ఉత్సాహంగా జ్వాలా తోరణాన్ని వెలిగించారు. తొలుత స్వామి వారికి బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు.

హరిహర క్షేత్రంలో శిద్దా పూజలు:

హరిహర క్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, టీటీడీ పాలకమండలి సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్ కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జ్వాలా తోరణాన్ని వెలిగించారు. ఆలయంలోని సకల దేవతలకు పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. శిద్దా రాఘవరావు సోదరులు, కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

శ్రీగిరిలో కార్తీక మాస కలశాభిషేకం

ఒంగోలు మెట్రో: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఒంగోలు కొండ మీద శ్రీగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సహస్ర దీపోత్సవం, మేదినీ పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, ఉక్త హోమం తదితర కార్యక్రమాలను పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీవారికి విశేష పూజలు, అభిషేకాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలారామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్, ఆలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం కుంభ పూజ, హోమం, పూర్ణాహుతి, 8.30 గంటలకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం సహస్ర దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు తెలిపారు.



స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం



కొండమీద శివాలయంలో జ్వాలా తోరణం



మేదినీ పూజ నిర్వహిస్తున్న అర్చకులు



ఒంగోలు గంటాపాలెం పార్వతమ్మ ఆలయంలో జ్వాలాతోరణ మహోత్సవం..



ఒంగోలులోని కొండమీద శివాలయంలో స్వామివారి దర్శనానికి వెళ్తున్న భక్తులు



ఒంగోలులోని కొండమీద శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సుబ్బరామిరెడ్డి ఆశయాలు కొనసాగించాలి



మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దుంపా చెంచిరెడ్డి



అల్లూరు గ్రామంలో మాగుంట సుబ్బరామిరెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

అల్లూరు(కొత్తపట్నం): దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి ఆశయాలు కొనసాగించాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ వీఆర్వో వీరేపల్లి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అల్లూరు, మడనూరు గ్రామాల్లో సోమవారం మాగుంట సుబ్బరామిరెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు సుబ్బరామిరెడ్డి ఎన్నో సేవలందించారని, అల్లూరు గ్రామానికి రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం, మౌలిక వసుతుల కల్పించారని గుర్తు చేశారు. ఈతముక్కల గ్రామంలో జూనియర్ కాలేజీ పెట్టి పేద, బడుగు, బలహీలన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందించారని కొనియాడారు. 1991లో గుండె జబ్బులకు ప్రభుత్వ పథకాలు లేని పరిస్థితుల్లో సుబ్బరామిరెడ్డి సొంత నగదును ఒక్కొక్కరికి సుమారు రూ.35 వేలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఒంగోలు నగరంతోపాటు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ట్యాంకర్లతో నీరు సరఫరా చేసి దాహార్తి తీర్చిన మహనీయుడు మాగుంట అని కీర్తించారు. సుబ్బరామిరెడ్డి సతీమణి పార్వతమ్మ, వారి కుటుంబ సభ్యులు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, తనయుడు రాఘవరెడ్డి సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నంబూరి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, ఉపసర్పంచ్ తాటిపర్తి సుబ్బారెడ్డి, కోఆప్షన్ మెంబర్ బాజీ, మడనూరు వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు సామంతులు వీరారెడ్డి, రంగయ్య, గరటారెడ్డి, వయ్యేటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డికి నివాళులు

చీమకుర్తి: మాజీ పార్లమెంట్ సభ్యుడు మాగుంట సుబ్బరామిరెడ్డికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం సంతనూతలపాడులోని ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించి జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రమణారెడ్డి, దుంపా యలమందారెడ్డి, వీవీ శివారెడ్డి, కత్తినేని శ్రీనివాసరెడ్డి, షేక్ రహంతుల్లా, బదరీనారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశ రుద్ర హోమం

ఒంగోలు సెంట్రల్: సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఒంగోలు లార్డ్ కృష్ణ ఇండోర్ స్టేడియంలో 60వ నమామి సాయి శత రుద్రీయం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంలో శిద్దా కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు అద్దంకి మురళీకృష్ణ, సత్యసాయి సేవా సమితి కోఆర్డినేటర్ జమ్ములదిన్నె గీతాకృష్ణ, కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న శిద్దా రాఘవరావు

ప్రకటన

నా క్లైంటు గుండా కోటేశ్వరరావు, తండ్రి పుల్లారావు ఒంగోలు అనువారి సంజాయిషీ మేరకు యన్నాందికి తెలియజేయునది.
నా క్లైంటు తన యొక్క Original Documents తో పాటు Original Link Document Reg. Sale Deed Date. 02.04.1987 D.No.1225/ 1987 తీసుకొని N.Go. Colony లో Site నుండి Kurnool Road నందు గల Xerox Shop కు పోయి Xerox తీసుకొని Site వద్దకు పోయి చూసుకొనగా పై Originl Reg. Sale Deed D.No.1225/ 1987, ఈ రోజున అనగా 26.11.2023 న Miss అయినది. కావున ఎవరికైనను దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు వెంటనే తెలుపవలెను.

Ongole.
26.11.2023

R.V.S.BHARADWAJA
Advocate, Ongole.
Cell: 94937 81705

ఉత్సాహంగా కార్తీక సమారాధన



కార్తీక సమారాధనలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు



కార్తీక సమారాధనలో సూర్య బలిజ సంఘు నాయకులు

ఒంగోలు మెట్రో: ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘ అధ్యక్షుడు రావూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్థానిక ఒంగోలు సంతపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం కార్తీక వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రచార పరిషత్ బృందంతో భక్తి గీతాలాపాన, జెండా ఆవిష్కరణ పలు సాంస్కృతిక కార్యక్రమాలు మ్యాజిక్ షో నిర్వహించారు. మధ్యాహ్నం వందలాది మంది విశ్వబ్రాహ్మణులకు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. పలువురు రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన చిన్నారులకు జ్ఞాపికలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ట్రెజరర్ సెక్రటరీ నూతక్కి మల్లేశ్వరరావు, అమృత హాస్పిటల్ డాక్టర్ కేశవ్, డాక్టర్ విజయ భాస్కర్, గొర్రెపాటి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య బలిజల ఆధ్వర్యంలో..

అంబేడ్కర్ భవనంలో ప్రకాశం జిల్లా సూర్య బలిజ సంఘం, ఒంగోలు పట్టణ సంఘం సంయుక్తంగా కార్తీక సమారాధనను ఘనంగా నిర్వహించారు. 500 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు. తొలుత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి అమెరికా నుంచి విచ్చేసిన దాసరి కృష్ణారావు ముఖ్యఅతిథిగా మాట్లాడి సంక్షేమానికి తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బెజవాడ హరిబాబు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వర్లు, ఒంగోలు అధ్యక్షుడు దాసు, కోశాధికారి డాక్టర్ బెజవాడ పవన్ కుమార్, స్టేట్ డైరెక్టర్ దాసరి కరుణ, చదలవాడ వేణుబాబు పాల్గొన్నారు.

కొత్తపట్నం తీరంలో ప్రత్యేక ఏర్పాట్లు



పొక్లెయిన్‌తో బీచ్ వెంట శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ ఆనందరావు

కొత్తపట్నం: కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానం చేసేందుకు సోమవారం కొత్తపట్నం తీరానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 30 వేల మందికి పైగా భక్తులు బీచ్‌కు వస్తారని అంచనా. సముద్ర స్నానం అనంతరం మంచి నీటితో స్నానం చేయడానికి సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తీరంలో వ్యర్థాలను తొలగించి, పొక్లెయిన్‌తో చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. తీరానికి చేరుకునేందుకు ప్రతి పది నిమిషాలకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సముద్రం లోపలికి భక్తులు వెళ్లకుండా హెచ్చరిక జెండాలు, కర్రలు ఏర్పాటు చేశారు. భక్తులకు జాగ్రత్తలు తెలియజేసేందుకు మైక్ సిద్ధంగా ఉంచారు. మెరైన్, సివిల్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.